ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ. 17.04.2025 సమయం .19.05 గంటలు

ముఖ్యాంశాలు

1. చట్ట సంబంధమైన బిల్లులపై రాష్ట్రపతి నిర్ణయం తీసుకునేందుకు గడువును నిర్ధారిస్తూ సుప్రీంకోర్టు ఇటీవల ఇచ్చిన తీర్పుపట్ల ఉప రాష్ట్రపతి జగదీప్ ధన్కడ్ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు.

2. రక్షణ శాఖ బడ్జెట్‌లో 75 శాతా న్ని దేశీయ కంపెనీల నుండి కొనుగోళ్లు చేపట్టడానికి ప్రభుత్వం కేటాయించిందని రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అన్నారు.

3. మన దేశంలో బ్యాంకులకు కోట్ల రూపాయలు ఎగవేసి విదేశాలకు పారిపోయిన వజ్రాల వ్యాపారి మెహుల్ చోక్సీని బెల్జియంలో అరెస్ట్ చేశారు.

4. ఐపీఎల్ టీ20 క్రికెట్‌లో భాగంగా ఈరోజు ముంబైలోని వాంఖడే స్టేడియంలో జరిగే మ్యాచ్ లో ముంబై ఇండియన్స్ జట్టు - సన్ రైజర్స్ హైదరాబాద్ తో ఆడుతుంది.

**VP- SUPREME COURT**

చట్ట సంబంధమైన బిల్లులపై రాష్ట్రపతి నిర్ణయం తీసుకునేందుకు గడువును నిర్ధారిస్తూ సుప్రీంకోర్టు ఇటీవల ఇచ్చిన తీర్పుపట్ల ఉప రాష్ట్రపతి జగదీఫ్ ధన్కడ్ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. న్యాయమూర్తులే చట్టాలను రూపొందించి, అమలు చేయడం వంటి విధానాన్ని గానీ, పార్లమెంట్ కు అతీత వ్యవస్థను గానీ భారత ప్రజాస్వామ్యం కోరడం లేదని ఆయన వ్యాఖ్యానించారు. న్యూఢిల్లీలో ఈరోజు రాజ్యసభ లో శిక్షణ పొందిన ఆరవ బ్యాచ్ అధికారుల

ముగింపు సమావేశంలో ఉప రాష్ట్రపతి మాట్లాడుతూ , అధికారాన్ని వినియోగించేటప్పుడు అత్యంత మెళకువతో, సున్నితంగా వ్యవహారించాలని సూచించారు.

**బైట్ ... జగదీఫ్ ధన్కడ్**

చట్టాలను ఆమోదించేందుకు రాష్ట్రపతికి , గవర్నర్లకు గడువును నిర్దేశిస్తూ, అత్యున్నత న్యాయస్థానం తీర్పు వెలువరించిన కొన్ని రోజుల తర్వాత ఉప రాష్ట్రపతి ఈ వ్యాఖ్యలు చేశారు.

**NSD**

**PM - YAMUNA REVIEW MEETING**

యమునా నది ప్రస్తుత పరిస్థితిని అంచనా వేయడానికి , పరిశుభ్రత, పునరుజ్జీవనం కోసం కొనసాగుతున్న ప్రణాళికలపై చర్చించడానికి ప్రధానమంత్రి నరేంద్ర మో ది ఈరోజు న్యూఢిల్లీలో సమగ్ర సమీక్షా సమావేశానికి అధ్యక్షత వహించారు. మురుగునీటి శుద్ధి కేంద్రాల పనితీరును పర్యవేక్షించడానికి, కాలువల్లో ప్రవాహాలను కొలవడానికి, సూక్ష్మ స్థాయి రియల్-టైమ్ డేటాను సేకరించడానికి అందుబాటులో ఉన్న ఉత్తమ సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకోవాలని నరేంద్రమోది ఈ సందర్భంగా సూచించారు. కేంద్ర హోంమంత్రి అమిత్ షా, జల్ శక్తి శాఖ మంత్రి సి.ఆర్. పాటిల్ , ఢిల్లీ ముఖ్యమంత్రి రేఖ గుప్తా , ప్రభుత్వ సీనియర్ అధికారులు ఈ సమావేశానికి హాజరయ్యారు.

**NSD**

**MUMBAI-SITHARAMAN**

కేంద్ర ఆర్థిక మంత్రి సీతారామన్ ఈరోజు బాంబే స్టాక్ ఎక్స్ఛేంజ్ ( BSE) సాంకేతిక పురోగతిని , భారతదేశ ఆర్థిక అభివృద్ధిలో బిఎస్ ఈ నిర్వహిస్తున్న కీలక పాత్రను ప్రశంసించారు. ఆసియాలోనే పురాతన స్టాక్ ఎక్స్ఛేంజ్ అయిన బాంబే స్టాక్ ఎక్స్ఛేంజ్ ( BSE) 150వ వార్షికోత్సవం సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సీతారామన్ మాట్లాడుతూ ... BSE ప్రతిరోజూ 15 వందల కోట్ల రూపాయల విలువైన ఆర్డర్‌లను అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానం తో ప్రాసెస్

చేస్తుందని అన్నారు. ప్రభుత్వ బడ్జెట్ దృష్టి "సమ్మిళిత వృద్ధి"పై ఉందని , విధాన పరంగా చురుకుగా ఉందని, దీర్ఘకాలిక వ్యూహాత్మక పెట్టుబడులతో ముందుకు సాగుతోందని నిర్మలా సీతారామన్ అన్నారు.

**NSD**

**EVE RAJNATH – DEFENCE**

రక్షణ శాఖ బడ్జెట్‌లో 75 శాతా న్ని దేశీయ కంపెనీల నుండి కొనుగోళ్ల చేపట్టడానికి ప్రభుత్వం కేటాయించిందని రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అన్నారు. ఈరోజు న్యూఢిల్లీలో జరిగిన రక్షణ రంగ సదస్సులో ఆయన మాట్లాడుతూ... దేశంలో రక్షణ ఉత్పత్తి 2014లో 40 వేల కోట్ల రూపాయల నుండి ఈనాడు లక్షా 27 వేల కోట్ల రూపాయలకు పెరిగిందని వివరించారు. 2029 నాటికి మూడు లక్షల కోట్ల రూపాయల విలువైన రక్షణ పరికరాలను ఉత్పత్తి చేయాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందని రాజ్ నాథ్ సింగ్ అన్నారు.

(బైట్ - రాజ్‌నాథ్ సింగ్)

**NSD**

## AIIMS- RANKING

ప్రపంచంలోని ఉత్తమ ఆసుపత్రుల 2024 ర్యాంకింగ్‌లో కొత్త ఢి ల్లీ లోని అఖిల భారత వైద్య విజ్ఞాన సంస్థ AIIMS, ప్రపంచ వ్యాప్తంగా 97వ ఉత్తమ ఆసుపత్రిగా ఎంపికైంది. న్యూస్‌వీక్ , స్టాటిస్టా ర్యాంకింగ్ సంస్థ ఈ అధ్యయనం నిర్వహించింది. అధిక నాణ్యత గల ఆరోగ్య సంరక్షణను అందించడంలో, వైద్య పరిశోధనను ముందుకు తీసుకెళ్లడంలో , లక్షలాది మందికి సరసమైన సౌకర్యవంతమైన చికిత్సను అందించడంలో అత్యుత్తమ పనితీరును కనబరిచినందుకు AIIMS కు ఈ ప్రతిష్టాత్మక గుర్తింపు లభించింది. న్యూస్‌వీక్-స్టాటిస్టా ర్యాంకింగ్ సంస్థ - రోగుల సంతృప్తి, క్లినికల్ ఫలితాలు, పరిశుభ్రత ప్రమాణాలు, ఆరోగ్య సంరక్షణ నిపుణుల సిఫార్సుల ఆధారంగా 30 దేశాలలో రెండు వేల 400 ఆసుపత్రులను సర్వే చేసి ఈ ర్యాంకింగ్ ను నిర్ధారించింది.

**NSD**

## PURI - NATIONAL HERALD CASE

కాంగ్రెస్ సీనియర్ నాయకులు సోనియా గాంధీ , రాహుల్ గాంధీలపై ED చార్జిషీట్ దాఖలు చేసిన నేషనల్ హెరాల్డ్ కేసు లో వారి అవినీతి, మోసం, దగా దాగి ఉన్న విషయం బహిరంగ మని బిజెపి ఆరోపించింది. న్యూఢిల్లీలో ఈరోజు కేంద్ర మంత్రి హర్దీప్ సింగ్ పూరి మీడియాతో మాట్లాడుతూ, ఈడీ చర్య అనంతరం కాంగ్రెస్ పార్టీ వారి నాయకుల రక్షణ కోసం నిరసనకు దిగిందని అన్నారు. ఈ కేసులో దాదాపు రెండు వేల కోట్ల రూపాయల విలువైన ఆస్తిని కేవలం 50 లక్షల రూపాయలకు దక్కించుకున్నారని మంత్రి ఆరోపించారు. కేసును ఉద్దేశపూర్వకంగా ఆలస్యంగా నడపడానికి, పట్టాలు తప్పిం చడానికి కాంగ్రెస్ పార్టీ తమ న్యాయవాదులను ఉపయోగించుకుందని కూడా పూరి ఆరోపించారు.

**(బైట్- హర్దీప్ పూరి)**

**NSD**

**MEA – BRIEFING**

మన దేశంలో బ్యాంకులకు కోట్ల రూపాయలు ఎగవేసి విదేశాలకు పారిపోయిన వజ్రాల వ్యాపారి మెహుల్ చోక్సీని తిరిగి రప్పించ డానికి మన దేశం బెల్జియంతో కలిసి పనిచేస్తోంది. ఈరోజు న్యూఢిల్లీలో విదేశాంగ మంత్రిత్వ శాఖ ప్రతినిధి రణధీర్ జైస్వా ల్ మీడియాతో మాట్లాడుతూ... మన దేశ అభ్యర్థన మేరకు మెహుల్ చోక్సీని బెల్జియంలో అరెస్టు చేశారని తెలిపారు.

(బైట్ - రణధీర్ జైస్వాల్)

**NSD**

**MANDAVIYA NDTL**

ఈరోజు న్యూఢిల్లీలో నేషనల్ డోప్ టెస్టింగ్ లాబొరేటరీలో ప్రపంచంలోని 17వ అథ్లెట్ పాస్‌పోర్ట్ మేనేజ్‌మెంట్ యూనిట్‌ను కేంద్ర మంత్రి డాక్టర్ మన్సుఖ్ మాండవియ ప్రారంభించారు. అథ్లెట్ల బయోలాజికల్ పాస్‌పోర్ట్‌లను పర్యవేక్షించడం, నిర్వహించడం, ఆట న్యాయ, అన్యాయాలను

నిర్ధారించడం, స్వచ్ఛమైన క్రీడ సమగ్రతను కాపాడడం కోసం ప్రత్యేక విభాగంగా అథ్లెట్ పాస్‌పోర్ట్ మేనేజ్‌మెంట్ యూనిట్ పని చేస్తుంది. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.... ఈ వినూత్న విధానం డోపింగ్ నమూనాలను గుర్తించడం, అనైతిక పద్ధతులను గుర్తించడం ద్వారా క్రీడల లో న్యాయాన్ని కాపాడడంలో సహాయపడుతుందని మంత్రి అన్నారు.

**NSD**

## IPL – CRICKET

ఐపీఎల్ టీ20 క్రికెట్‌లో భాగంగా ఈ రోజు ముంబైలోని వాంఖడే స్టేడియంలో జరిగే మ్యాచ్ లో ముంబై ఇండియన్స్ - సన్ రైజర్స్ హైదరాబాద్ జట్లు తలపడతాయి. ఈ మ్యాచ్ రాత్రి ఏడున్నర గంటలకు ప్రారంభమవుతుంది. కాగా నిన్న రాత్రి ఢిల్లీలోని అరుణ్ జైట్లీ స్టేడియంలో జరిగిన మ్యాచ్ లో ఢిల్లీ క్యాపిటల్స్ జట్టు - రాజస్థాన్ రాయల్‌స్ పై సూపర్ ఓవర్‌లో విజయం సాధించింది.

**NSD**

**EVE INCOME TAX BILL-MEETING**

కొత్త ఆదాయపు పన్ను బిల్లు - 2025 పై లోక్‌సభ సెలెక్ట్ కమిటీ ఈరోజు న్యూఢిల్లీలోని పార్లమెంట్ హౌస్‌లో సమావేశమైంది. 31 మంది సభ్యుల సంఘానికి బిజెపి ఎంపి బైజయంత్ పాండా నేతృత్వం వహిస్తున్నారు. పార్లమెంట్ వర్షాకాల సమావేశాల మొదటి రోజున ఈ కమిటీ తన నివేదికను సమర్పిస్తుంది. ఆదాయపు పన్నుకు సంబంధించిన చట్టాన్ని ఏకీకృతం చేయడం, సవరించడం లక్ష్యంగా ఆదాయపు పన్ను బిల్లు 2025 ను తీసుకొచ్చారు. దీనిని పార్లమెంట్ మొదటి విడత బడ్జెట్ సమావేశాల లో లోక్‌సభలో ప్రవేశపెట్టారు. తరువాత ముసాయిదా చట్టాన్ని సభ ఎంపిక సంఘానికి పంపారు.

**NSD**

**DIWAKER EP-1 17/04/2025**

## VP- SUPREME COURT

Vice President Jagdeep Dhankhar has expressed concern over the recent ruling of the Supreme Court prescribing a timeline for the President

to decide on bills. He said, India had not bargained for a democracy where judges will legislate, perform executive functions and act as what he called the Super Parliament. Addressing the 6th batch of Rajya Sabha interns at the Vice-President's Enclave in New Delhi today, Mr Dhankhar underlined that one has to be extremely sensitive while exercising power.

**(Byte- Vice President)**

The Vice President remarks came days after Apex Court's verdict in which it set a deadline for the President and the Governors to give assent to legislations. Stressing on the principle of separation of power, Mr Dhankhar emphasised when the government is elected by people, it is accountable to Parliament where one can ask questions. But if this executive governance is by judiciary, how one can ask questions and whom one can hold accountable in election. He emphasised that time has come when the three institutions- legislature, judiciary, and executive, must blossom Referring to the recent incident of reported cash recovery from the residence of a Delhi High Court Judge, the Vice President said that it is now over a month and let the worms and skeletons be in public domain so that cleansing takes place. He added that Constitution of India has accorded immunity from prosecution only to the President and Governors.

**<><> Diwaker / Anand 1634**

**SANJIO EP-I 17.04.2025**

**PM - YAMUNA REVIEW MEETING**

Prime Minister Narendra Modi today chaired a comprehensive review meeting in New Delhi to assess the current status of the Yamuna River and discuss ongoing and future plans for its cleaning and rejuvenation. The agency wise action plan to clean the river was reviewed in the meeting. Mr Modi advised that the best available technology should be harnessed to gather micro level real-time data to measure the flows in the drains as well as monitor the functioning of the sewage treatment plants. Union Home Minister Amit Shah, Jal Shakti Minister C. R. Patil, Delhi Chief Minister Rekha Gupta and senior officials of the government were attended the meeting. During the meeting, it was also decided that Delhi will prepare an Urban River Management Plan, for holistic water management, and integrate it with the City Master Plan. Prime Minister Modi said that the experience of people of Delhi while celebrating the festival of Chhath Puja should improve.

**<><>DIPENDRA/1613**

**SANJIO EP-I 17.04.2025**

**EVE RAJNATH - DEFENCE**

Defence Minister Rajnath Singh has said that the government has reserved 75 per cent of the defence budget for procurement from domestic companies. Speaking at Defence Conclave in New Delhi today, Mr Singh pointed out that defence production in the country has risen from 40 thousand crore rupees in 2014 to over one lakh 27 thousand crore rupees today. He added that the government has set a target to produce defence equipment worth three lakh crore rupees by 2029.

(**Byte - Rajnath Singh)**

The Minister said, that under the leadership of Prime Minister Narendra Modi, the revival and strengthening of the defence sector is one of the biggest priorities for the government. Mr Singh emphasised that India will reduce its dependency on imports and create a defence industrial complex that will not only meet India's needs but will also strengthen the potential of defence exports. On Defence exports, the Minister underscored that the figures had surged from 686 crore rupees in 2013-14 to over 23 thousand crore in 2024-25.

**<><>DIPENDRA/1553**

**SANJIO EP-I 17.04.2025**

**MEA - BRIEFING**

India is working closely with the Belgium for the extradition of fugitive businessman Mehul Choksi. Briefing media in New Delhi today, External Affairs Ministry Spokesperson Randhir Jaiswal said that the Mehul Choksi was arrested in Belgium following the extradition request made by India.

**(Byte - Randhir Jaiswal)**

On 26/11 Mumbai attacks mastermind Tahawwur Rana's extradition to India, Mr Jaiswal said that the extradition of Rana serves as a reminder to Pakistan that it needs to bring to justice other perpetrators of the Mumbai attacks, whom it continues to shield. He said, Pakistan may try very hard, but its reputation as the epicentre of global terrorism will not diminish. Mr Jaiswal also responded to comments made by Pakistan's Army Chief on Kashmir saying that Kashmir is India's Union Territory.

**(Byte - Randhir Jaiswal)**

**<><> DIPENDRA/BHANU/1653**

**SANJIO EP-1 17/04/2025**
**AIIMS- RANKING**

All India Institute of Medical Sciences (AIIMS), New Delhi has been named the 97th best hospital globally in the World's Best Hospitals 2024 ranking by Newsweek and Statista. This prestigious recognition highlights AIIMS excellence in delivering high-quality healthcare, advancing medical research and providing affordable treatment to millions.The Newsweek-Statista ranking has evaluated over two thousand 400 hospitals across 30 countries based on patient satisfaction, clinical outcomes, hygiene standards, and recommendations from healthcare professionals. Besides, AIIMS, New Delhi, the Postgraduate Institute of Medical Education and Research (PGIMER) in Chandigarh ranked 228th in the list. Founded in 1962, PGIMER continues to serve as a vital healthcare and training hub in northern India. One private hospital in Gurgaon has secured 146th rank.

The inclusion of these Indian hospitals in the global ranking showcases India's growing prominence in healthcare.

**<><> Anand/ 1816**

**ANJIO: MEENU EP-I 17-04-25**

**MUMBAI-SITHARAMAN**

Union Finance Minister Sitharaman today lauded the Bombay Stock Exchange's (BSE) technological advancements and its vital role in India's economic development. The Bombay Stock Exchange (BSE), Asia's oldest stock exchange, marked a historic milestone as it celebrated its 150th anniversary and Finance Minister Nirmala Sitharaman was the chief guest at the celebration. Addressing the gathering, Ms. Sitharaman said BSE processes orders worth Rs 1,500 crore daily, reflecting the seamless integration of cutting-edge technology. She added that this truly is a barometer of where the Indian economy is headed. She emphasized that the government's budget focus has been on "inclusive growth," and India remains well-positioned to navigate global disruptions with policy agility and long-term strategic investments. She added that the strong regulatory framework of the BSE has played a key role in this stability.

**<>C PRARTHANA/ SWEETY JAIN/MUMBAI/MAIL/1751HRS.**

**SANJIO EP-I 17.04.2025**

**MANDAVIYA NDTL**

Union Minister Dr Mansukh Mandaviya inaugurated the world's 17th Athlete Passport Management Unit at the National Dope Testing Laboratory in New Delhi today. The Athlete Passport Management Unit is a specialized unit dedicated to monitoring and managing athletes biological passports, ensuring fair play and upholding the integrity of clean sport. Speaking on the occasion, the Minister called APMU a key milestone in the country's fight against doping, enabling the longitudinal tracking of Athletes Biological profiles through the Athlete Biological Passport (ABP) system. He added that this innovative mechanism will help in detecting doping patterns and protect the fairness of sports by identifying unethical practices. Dr. Mandaviya emphasized the potential of regional collaboration, highlighting India’s readiness to extend support to neighbouring countries by sharing expertise and resources through the APMU. He stressed on the need for greater involvement of Sports Federations, Organizations, Universities and Institutes of early education on Doping and the launch of awareness companion in Rural Areas. Dr Mandaviya also expressed hope that APMU can become a beacon of support for Global South

**<<<>>> BHANU/1725**

**EVE INCOME TAX BILL-MEETING**

The Select Committee of Lok Sabha on the new Income Tax Bill - 2025 **today held** a meeting at the Parliament House in New Delhi. The 31-member panel is headed by BJP MP Baijayant Panda. The Committee will submit its report on the first day of the Monsoon session of Parliament. The Income-Tax Bill 2025 aims at consolidating and amending the law relating to income tax. It was introduced in the Lok Sabha during the first-half of Budget session of Parliament. Later the draft law was refered to the Select Committee of the House.

<><><>**DIPENDRA/1750**

**MANOGYAN DP-I 17.04.2025**

**PURI - NATIONAL HERALD CASE**

BJP today said that the National Herald case in which senior Congress leaders Sonia Gandhi and Rahul Gandhi have been chargesheeted by the ED, is an open and shut case of corruption and fraud. Briefing media in New Delhi, senior party leader and Union Minister Hardeep Singh Puri hit

out at Congress for its protest following the action by the agency. He said the ED's current investigation is not new in this matter as it is a case that began in 2012-2013, long before the BJP came to power at the Centre. The Minister added that property worth around two thousand crore rupees was acquired for just 50 lakh rupees in this case. Mr. Puri also alleged that Congress party has used their lawyers to somehow delay and derail the case.

**(BYTE- HARDEEP PURI)**

**<><><>DIWAKER/1452**